Regd. No. H. 18. | విడిప్రతి 30 పైసలు | శుక్రవారం 22-12-72

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 51

**నెల్లూరు ఐరన్**
**సిండికేటు**
సంతపేట – నెల్లూరు

మావద్ద ఇనుములు అన్నిరకములు హోల్ సేలు వెలకు లభించును. మద్రాసు విజయవాడ పోనుఅవసరంలేదు.

22-12-72 శుక్రవారంనుండి
**నెల్లూరు శ్రీలీలామహల్ లో**
ఉదయం ఆటతో ప్రారంభం
23, 24, 25 తేదీలలో ఉదయం ఆటలుకలవు

G. P. Sippy's
**Seeta Aur Geeta**
**సీతా ఔర్ గీతా** (హిందీ)

ధర్మేంద్ర, హేమమాలిని, సంజీవకుమార్ నటించిన కలర్ చిత్రం.

# విజయవాడ మహత్యం– బ్రహ్మానందరెడ్డి అదృశ్య హస్తం!

( మా హైదరాబాదు విలేఖరి )

మహోత్కోలాహలంగా విజయవాడ కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం ముగిసింది. విజయవాడలో జరగవల్సింది ఏదో అదే జరిగింది. ఒక్క అరగంట ముందు వరకు సమైక్య రాష్ట్ర పరిధిలోనే సమస్యలు పరిష్కరించుకోవాలనుకుంటున్న ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి గారి నాయకత్వాన్నే ప్రత్యేకాంధ్రరాష్ట్రం ఏర్పడాలనే తీర్మానం సభతోపాటు తనూ అంగీకరించాల్సివచ్చింది. విజయవాడ మహాత్మ్యం అది!

ఈ సభను విజయవాడలోనే పెట్టాలనే సూచనచేసి, ఆ వ్యూహం ఏర్పాట్లు తన భుజస్కంధాలపై వేసుకున్న వీర కాకాని వెనకగల ప్రోద్బలశక్తులు అంత బలవత్తరమైనవి. ప్రధానమంత్రి ఇందిరాగాంధి తన పార్లమెంటు సమావేశం విజయవాడలో పెట్టినట్టయితేకూడా అలాగే జరగుతుంది. రేపు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత విజయవాడే ముఖ్యపట్టణంగా ఏర్పడినా ప్రభుత్వంపై యీ ఒత్తిడిలే తప్పవు

అందుకనే ఆంధ్ర ప్రజాభివికాన్ని, వారి ఉద్రేక ఉద్వేగాలను పరాకాష్ఠ చెందించిన ఆంధ్రకేసరి ప్రకాశం కర్నూలు ఆంధ్ర రాజధాని కావాలని 20 ఏళ్ళ క్రిందనే నిర్ణయి దాను–డెల్టాజిల్లాల ప్రభావం నుండి దూరంగా వుండాలని. ఈ పెద్దల త్యాగాల ఫలితంగా మళ్ళీ ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే రాజధాని రగడ తప్పనట్టేవుంది. ఇంకా కాలంరాలేదు. ఏమికల్పినా నెల్లూరీయులకు ఏమీ దక్కేట్టు లేదుకూడా!

ఇంతకూ ఆంధ్రులు మన ముల్కీ సమస్యను, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సమస్య ప్రధాని ఇందిరాగాంధి శక్తిసామర్థ్యాల పరీక్షకు పెట్టారు. మాది కూడా బంగ్లాదేశ్ సమస్యే అన్నాడు ఒక వీరుడు ఆవేశంలో–ఒకనాడు తెలంగాణాలోకూడా ఇటువంటి కేకలే ప్రతిధ్వనించాయి. అనాడు డాక్టరు చెన్నారెడ్డిని ముజీబ్ కు – తిక్కాఖానుకు కాదు – పోల్చి తెలంగాణావాదులు మురిసిపోయారు. మరి ఆంధ్రముజీబ్ ఎవరో తేలాలి ఇహంతా వి.వి.గి, కాకానికి యీ ఖ్యాతి దక్కుతుందేమోచూడాలి. ఏమైనా ప్రధాని యీకొత్త బంగ్లాదేశ్ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తుందో వేచిచూడాల్సిందే. క్షణ క్షణము మారుతున్న రాజకీయాలు అపరాంధ్ర చిత్రములను మరిపిస్తున్నాయి.

ఎందుకంటే అక్టోబరులో ముల్కీ సమస్యగా ప్రారంభమయిన ఆందోళన రాజధానిలో ఆంధ్రుల సమానహక్కులుగా మారింది ముల్కీ నిబంధనలు వెంటనే అంతంకావాలన్నారు. కనీసం 74తో రక్షణలు అంతంకావాలనే వాదించారు. ఆఖరుకు ముల్కీనిబంధనల గడువు నిర్ణయించేవరకు మాకూ ఒక ప్రాంతీయసంఘం కావాలన్నారు; వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి సహాయం కావాలన్నారు; ప్రధాని పంచశీల ముందునుంచేగాని జరిగిపోయిన దానికి అమలుచేయకూడదన్నారు. ఇది మంత్రిమండలి ప్రధాని పథకానికి ఆమోదం తెలియచేసిన నాటి పరిస్థితి.

తర్వాత డిసెంబరు 1న శాసన సభాసభ్యుల సమావేశం నాటికి ఉపముఖ్యమంత్రి ప్రధానిపథకం వున్న పరిస్థితుల్లో చాలా ఉత్కృష్టం అయింది అన్నారు. కాని అనాటికే ఆంధ్ర తెలంగాణా మంత్రులు ఎదమొగం, పెడమొగం అయ్యారు. ఢిల్లీలో మంతనాలతో ఈ వైఖరి ప్రారంభమైంది ఏ కాబేలుమట్టుకు ఆ కాబేలు తన గుల్ల క్రింద కూర్చున్నట్టు అయింది.

కాంగ్రెసు శాసనసభ్యుల పార్టీ సమావేశం వాయిదా వేయాలన్నారు సుబ్బారెడ్డి గారు; ముందు మీటింగు వేయడం జరిగి అంగీకారంతోనే జరిగింది తర్వాత సభలో ఏవో విషయాలు విస్పష్టం చేయాలన్నారు. ఇంకొక వారంరోజుల్లో చెప్పకుండా చెయ్యకుండా ఢిల్లీవెళ్లి రాజీనామాలు ఇచ్చివచ్చారు. తర్వాత – అన్నీ తెలిసిన – వ్యాపారిపార్టీకు సేకరణకు బయల్దేరి వెళ్లారు మంత్రివర్యులుగానే, కృష్ణతిక్కణా

—తరువాయి 6 వ పేజీలో

## బిల్లు ఆమోదం

ముల్కీబిల్లును పార్లమెంటు 21 తేదీ ఆమోదించింది. రాష్ట్ర విభజన అనవసరం అన్నది ప్రభుత్వం. 1977, 1980 తర్వాత పొడిగింపు వుండబోదని స్పష్టంగా చెప్పింది. ఆంధ్ర ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఒకటికాని, రెండుగాని ప్రాంతీయ సంఘాలను పెట్టుకోడం తనకు అభ్యంతరం లేదనిచెప్పి, ఆర్థికంగా కేంద్రంకూడా సహాయపడగలదని వాగ్దానంచేసింది. హైదరాబాదు నగరంలో ఆంధ్రుల చదువు, ఉద్యోగావసరాలను తీర్చగలమని కూడా హామీయిచ్చింది

మీ అవసరములకు కావలసిన అన్నిరకముల ఇనుపసమ్ములు, పట్టాలు, ఏంగ్లర్లు, చానల్సు, ప్లేట్లు, రేకులు, వైరు మొదలగునవి సరసమైన హోల్ సేల్ ధరలకు మావద్ద లభించును.

# రాశీ స్టీల్స్

హోల్ సేల్ అయిరన్ మర్చంట్సు,

10/250, సంతపేట — నెల్లూరు.

ఫోన్: 286 పి. పి.

అన్నిరకములు తూకమువేసి విక్రయించబడును.

**"BUY BETTER STEEL AT RASI STEELS"**

సుప్రీంకోర్టుతీర్పు : ఒక పరిశీలన

# ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధం కావా?

ఇటీవల సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనలు చట్టసమ్మతమైనవని తీర్పు చెప్పగానే ఆంధ్రరాష్ట్రములోని రాజకీయ ఆకాశమున కారుమబ్బులు అలముకొన్నవి. వీటిపై వ్యతిరేకత ఉద్యోగములను ప్రాంతీయము చేయకూడదను నినాదముతో మొదలై

శ్రీ పి. వి. రమణారెడ్డి (అడ్వొకేటు)

ముల్కీ నిబంధనలను పూర్తిగా రద్దు చేయవలెనను ఉద్యమముగా మారి, చివరకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర అవతరణ కొరకు పోరాటముగ రూపొందినది. రాష్ట్రము నంతటిని కల్లోలపరచిన ఈ ముల్కీ నిబంధనలను న్యాయశాస్త్ర దృష్ట్యా పరిశీలించవలసిన అవసరమెంతేని యున్నది.

1919 వ సంవత్సరమున ఈ నిబంధనలను గురించి హైదరాబాదు నవాబు ఫర్మానా జారీయటము జరిగినది. ఈ నిబంధనలు హైదరాబాదు సివిల్ సర్వీస్ రెగ్యులేషన్సులలో పొందుపరచబడి యున్నవి. ఆ రెగ్యులేషన్సులోని 39 వ ఆర్టికలు ప్రకారము హైదరాబాదు సంస్థానంలో ముల్కీ కానివారు ఏ ఉద్యోగమునకూ అర్హులుకారు. వివాహ విషయంలో నైనా ఈ నిబంధనలు వర్తింపచేయుటకు నవాబుకు మాత్రమే అధికారము కలదు. ముల్కీ అను పదమునకు నిర్వచనము పై రెగ్యులేషన్సుకు జతపరచిన 'ఎ' షెడ్యూలులో కలదు. ఈ నిర్వచనము ప్రకారము పుట్టుక ద్వారాగాని, నివాసము ద్వారాగాని, వివాహము ద్వారాగాని ముల్కీ యగుటకు అవకాశము గలదు.

1950 వ సంవత్సరములో భారత రాజ్యాంగ చట్టము అమలులోకి వచ్చినది. రాజ్యాంగ చట్టములోని 16 వ ఆర్టికలు ఒకటవ క్లాజ్ ప్రకారము దేశములోని పౌరులందరికి ప్రభుత్వమునకు సంబంధించిన వుద్యోగ విషయములో సమానమైన అవకాశాలుండవలెను. రెండవ క్లాజు ప్రకారము ఏ పౌరుడున్ను జన్మస్థలము కారణముగా కాని, నివాసము వలన కాని అట్టి వుద్యోగములకు అనర్హుడు కారాదు. మూడవ క్లాజు ప్రకారము ఏ రాష్ట్రములోనైనను ప్రభుత్వమునకు సంబంధించిన వుద్యోగమునకు అర్హత కల్గుటకు ఆ రాష్ట్రములో నివాసము తప్పనిసరి యగునట్లు చట్టము చేయుటకు పార్లమెంటుకు అధికారము కలదు. 35 వ ఆర్టికలు క్లాజు (బి) ప్రకారము రాజ్యాంగము అమలులోకి వచ్చునాటికి చెలామణిలో నున్న పై ఉద్దే

—తరువాయి 8 వ పేజీలో

ఒక రిసర్చ్ స్కాలర్ దృష్టిలో

# రాష్ట్రంలో సంక్షోభం- పార్టీల వైఖరులు

శ్రీ ఎస్. హెచ్. సీతారామశర్మ
ఎం. ఎ. (ఆనర్స్)

'ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగితీరాలి' అనే సుస్పష్టమైనాద రూపంలో పరిణామించుకున్న ముల్కీ వ్యతిరేక ఉద్యమం, ఈనాడు 'షరతులు లేని సమగ్ర ఆంధ్రప్రదేశ్' అనే సూచనకు అనంగీకార ప్రాతికూల్యాన్ని వ్యక్తం చేయటంలో ఆశ్చర్యంలేదు. ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో జరుగుతున్న ఆందోళన 'ప్రజా ఉద్యమమా?' లేక 'స్వప్రయోజనపరులు ఆడిస్తున్న నాటకమా?' అని వాదోపవాదనలకు దిగటం అనవసరం. అదేవిధంగానే, ఆంధ్రప్రదేశ్ సమగ్రత కొనసాగాలా? లేక, ఆంధ్ర, తెలంగాణాలుగా విడిపోవాలా? అనే చర్చకూడా అర్థరహితం. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతాలనూ అల్లకల్లోలపరుస్తూ సాధారణ జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్న నేటి మన నాయకుల అధికార రాజకీయాల దోరణులను జాగ్రత్తగా, సూక్ష్మంగా, అవగాహన చేసుకోవటమే విజ్ఞులందరూ ఈ సమస్యా పరిష్కారానికి చేయగల దోహదం. ఆంధ్రప్రాంత ఆందోళనలో అంతర్లీనమైవున్న వాస్తవాలను రాష్ట్ర ప్రజలూ, కేంద్ర నాయకులూ, గమనించనంతకాలం అశాంతి, ఉద్రిక్తత తప్పదు.

## కాంగ్రెస్ వ్యవహారం

అనాటి 'ప్రత్యేక తెలంగాణా' ఉద్యమం గాని, ఈనాటి 'ప్రత్యేక ఆంధ్ర' ఉద్యమం గాని, యధార్థంలో అధికార కాంగ్రెస్‌లో జరుగుతున్న అంతర్ సంఘర్షణ పరిణామ

—తరువాయి 10వ పేజీలో

వారం..వారం..

# ఆ మహావేశం మళ్లీవస్తే...

చుండి జగన్నాథం

ఈ వంక్తులందేకోవల ఈ రాష్ట్ర భవిష్యత్తు యొక్క దిశ పాఠకులకు తెలిసిపోయి వుంటుంది ఇందులో మర్మం ఒకటే. 'ఆ ద్రోహులు' అనే శబ్దం జరాదు- ఆంధ్రులనబడేవారు తెలంగాణాలో నిష్కంటకంగా జీవించగలరు- అనే నమ్మకం కలిగితే ఆంధ్రప్రాంతంలో ఉద్యమం ఎలా పొంగిందో అలా తగ్గిపోతుంది. లోగడ ఆంధ్రపెత్తందార్లు తమకు అన్యాయాలు చేసినా, దురభిమానంతో ప్రవర్తించినా, ఇకమీద రెండు చేతులు వేసుకుని సోదరభావంతో ఆంధ్రులంతా తమతో ప్రవర్తించగలరని తెలంగాణాలో విద్యార్థులు, సామాన్యులు, బడిపిల్లలు భావిస్తే తెలంగాణాలో ప్రత్యేకవాదంకూడా ఎగిరిపోతుంది.


ముఖ్యమంత్రి, మంత్రిమండలి, శాసనసభ్యులు మెట్టమొదట ప్రజలు తమపై వర్షింపజేసే రాళ్ళను, గడ్డలను, జిటికలను ఎదుర్కొని దావాగ్ని మధ్యంలో యోగిపుంగవుల వలె నిల్చి నిజం నచ్చచెప్పగల్గితే, ఇరవైపుల భయాలను పోగొట్టగల్గితే పైన చెప్పిన పరిణామం సంభవం. అందులో సందేహం లేదు.

ఏ మహావేశంలో అలనాటి ఆంధ్రమహాసభలు తెలంగాణాలో, ఆంధ్రలో వర్ధిల్లినవో; హైదరాబాద్‌లో కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయమును (గ్రంథాలయంపేరు), వేమన గ్రంథాలయమును నెలకొల్పినారో ఆ మహావేశం మళ్లీవస్తే విశాలాంధ్ర నిల్చివుండగలదు. నాడు సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు (ఆంధ్ర పితామహ) గారల

—తరువాయి 10వ పేజీలో


మీకు గుర్తు చేసేందుకే

(వ్యక్తిగత విషయము)



మా దగ్గరకు వద్దామని, డ్యూటీలో ఉన్న డాక్టరును కలుసుకుందామని మీరు అనుకుంటున్నారేమో. ఇది మీకు గుర్తు చేసేందుకే! తప్పకుండా రండి.

తెలుసుకోవలసినవి మరికొన్ని విషయాలున్నాయేమో! అడపాదడపా అనుమానం వస్తోందేమో! మీకు తెలియకుండా ఏదో ఒక ఆలోచన మిమ్ములను బాధిస్తోందేమో. ఏదేమయినా డాక్టరును సంప్రదించటం మీకు తోడ్పడుతుంది.

దీని గురించి అవసరమయినంత మీరు చదివి ఉండకపోవచ్చు! అన్ని విషయాలు, అందులో మీ అంతరంగిక విషయాలు అచ్చుతో చర్చించే వీలులేదుకదా మరి. వృత్తిరీత్యా నిపుణునితో జరిపే చర్చలకు దీటయినది లేదు.

ఇప్పుడు కుటుంబ సంక్షేమ కేంద్రాన్ని సందర్శించటం అవసరం.

davp 72/458



15 తేది 'ప్రత్యేకాంధ్ర' బంద్ సందర్భంలో నెల్లూరులో జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపు దృశ్యం.

# పల్లెల్లో ఎరువుల అలజడి!

పట్టణాల్లో ప్రత్యేకాంధ్ర ఆందోళన ఎంత ముమ్మరంగా వుందో, పల్లెల్లో ఎరువుల కొరత అలజడి అంత దట్టంగా వుంది. అయితే ఇది కంటికి కనపడుతున్నది, అది కనపడడంలేదు. ఇక్కడ గొంతుకిప్పి అరవగలుగుతున్నారు; అక్కడ మూగ

## పల్లెల వార్తావళి

బాధ అనుభవిస్తున్నారు. ఆ ఢిల్లీని సైతం కదలించి వేస్తున్నది; అది దీని పొరాడి పట్టుకూడాలేదు. అంతే తేడా!

ఎరువుల కోసం రైతు ఇంతగా అలమటించి పోవడం ఎప్పుడూ చూడలేదు. దీనికి కారణం కొరత ఒకటైతే; ఎరువుల వినియోగానికి రైతు ఎక్కువగా అలవాటు పడిపోవడం మరొక కారణం. నిజంగా కొరతే, దొరక్కుంటే దిగులేదు. కాని కంట్రోలు ధరలకుమాత్రం కొరతగావుంది; దీకటి మార్కెట్‌లో పుష్కలంగా దొరుకుతుండడమే రైతులు ఆక్రందనకు విషయం; అదే అతన్ని బాధపెడుతున్న విషయం. వ్యవసాయశాఖ డిపోలో, మార్కెటింగ్ సొసైటీ గుడానో, పంపకమవుతున్న ఎరువులు ఎంతో ఒకంత పరిమాణంలో, ఎవరికో ఒకరికి అందుతున్నవి. కంట్రోలు ధరలకే అందుతున్నవి. కాని బ్లాక్‌మార్కెట్ ఎరువు ఏదే ప్రశ్న. యూరియా బస్తా 50 రూపాయలైతే, బ్లాక్‌లో 70 రూపాయలకు అమ్మబడుతున్నది. మూడు కిలోల సల్ఫేట్ బస్తా కంట్రోలు ధర 58 రూపాయలైతే, బ్లాక్లో రూ 110 లు! ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా కంట్రోలు ధరకు చాలినంతగా సరఫరా చేయలేకుంది కాబట్టి రైతులు ఎక్కువభాగం దీకటి మార్కెట్‌మీదనే ఆధారపడవలసివస్తున్నది. వ్యవసాయ శాఖవద్ద సప్ఫేటు 42-43 రూపాయలైతే, బ్లాక్‌లో 2½ రెట్లు పెచ్చుపెట్టి కొనవలసి వస్తే కడుపు ఎట్లా మండిపోతుందో వూహించండి! ఎకరాకు రెండు కిలోలు, ఐదు కిలోలవరకు కంట్రోలు ధరకు ఇవ్వడానికి ప్రభుత్వానికి అసాధ్యమవుతున్నవుడు; ఎంత కావలిస్తే అంత అమ్మడానికి బ్లాక్‌మార్కెట్‌కు ఎక్కడనుండి వస్తున్నది? విస్మయము, విచారము కల్గించే ప్రశ్న ఇది.

బ్లాక్‌మార్కెట్‌కు ఇంతగా ఎక్కడనుండి ఎరువులు సరఫరా అవుతున్నవో చెప్పలేము. నెల్లూరులో కంట్రోలు ధరకు విడుదల చేయబడుతుండేది బ్లాక్ మార్కె

—తరువాయి 11వ పేజీలో

# జై ఆంధ్ర!

ముల్కీ ఆందోళన రాను రాను 'జై ఆంధ్ర' వుద్యమంగా పరిణామం చెంది జిల్లాలోని అన్ని ప్రాంతాలనూ ముట్టడిస్తూ వుంది. పొన్నగోని వుద్రిక్తత, ఈ ప్పెన పల్లెల్లో కనపడ్డంలేదుకాని, క్రమ్మకొన్ని రాజుకొంటూంది. ప్రత్యేకాంధ్ర వుద్యమ నాయకులు తమ వుపన్యాస వీచికలతో ఆ నిప్పును పెనుమంటలుగా చేయడానికి ప్రయత్నిస్తున్నారు జిల్లాలో అక్కడక్కడా చెలరేగుతున్న ఈ వుద్యమం తీరుతెన్నులు గమనించండి—

'జై ఆంధ్ర' నాయకబృందం ఈ వారం తాలూకా కేంద్రాలన్నిటిమీదా దాడి జరిపినట్లుంది.

ఆత్మకూరు జూనియర్ కాలేజి విద్యార్థులు 15 తేదిన నిరాహారదీక్ష ప్రారంభించారు—ముల్కీకి వ్యతిరేకంగా, ప్రత్యేకాంధ్రకు అనుకూలంగా! రెండు రోజులు చల్లచల్లగా జరిగిన ఈ ఆందోళన 17 తేది రాత్రి టి.సి. కొండయ్య, ఎం. సుందరాచారి, ధనెంకుల నరసింహం వగైరాల వుపన్యాస బాణాలు తగిలేటప్పటికి వుద్వేగభరితమైంది. తాళ్ళపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆ సభలో ధనెంకుల గారు ప్రత్యేకాంధ్ర వుద్యమం విషయంలో నెల్లూరుజిల్లా వెనుకబడి వుందని, ఆ మచ్చను పోగొట్టుకొని మనమూ ముందుకు వురకాలని వుద్బోధించారు. ఎం సుందరాచారి గారు మాట్లాడుతూ ప్రధాని పంచసూత్రాలు ఆంధ్రుల నెత్తిన కొట్టిన పంచసీలలని, ఆ సీలలు వూడాలంటే ప్రత్యేక రాష్ట్రమే మార్గమని తరణోపాయం అన్నారు.

పాక్ పాలనకింద నలిగిపోయిన బెంగాలీ ప్రజల్లాగా వున్నాం మనం. ఇందిరాగాంధి బాంగ్లాదేశ్‌కు విముక్తి కల్గించింది; కాని ఆంధ్రులకు ముక్తి ప్రసాదించడంలేదు! ప్రతిఏడూ 330 కోట్ల రాష్ట్రాదాయంలో 230 కోట్లు ఆంధ్రప్రాంతంనుండి 100 కోట్లు తెలంగాణా ప్రాంతంనుండి జమవుతూంది. ఖర్చుమాత్రం తెలంగాణాకు 230 కోట్లు, ఆంధ్రకు 100 కోట్లు కేటాయిస్తున్నారు.—అంటూ టి.సి. ఆంధ్రప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను ఏకరవు పెట్టి; ఇక రాష్ట్రవిభజనే మార్గాంతరం, ఆ లక్ష్యం చేరేవరకూ పోరాడండి— అని జనాన్ని ప్రవాహంలో కలిపేశారు; ఉద్రిక్తపరిచేశారు; గాఢమైన ముద్రవేసేశారు! రోజూ తాలూకాఫీసుముందు 'జైఆంధ్ర' పతాకం ఎగరవేయాలని ప్రబోధించింది, ఉద్యమాన్ని నడిపేందుకు తాళ్ళపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన ఒక సంఘాన్నికూడా ఏకరవు దీగా ఏర్పాటు చేసి వచ్చేశారు. 'జైకరారా...'!

కొండయ్య ప్రబోధం వూర్కేపోలేదు; ప్రక్కరోజునే ఫలింపుకువచ్చింది. 18 తేది మధ్యాహ్నం డాక్టరు సుందరరామరెడ్డి నాయకత్వాన విద్యార్థులు, లాయర్లు, పురజనులు ఊరేగింపుగా వెళ్ళి తాలూకాఫీసు ముందు వేపచెట్టుకు జెండా కట్టారు. పోలీసులు ముగ్గురు విద్యార్థులను నామకార్థంగా అరెస్టుచేసి వదలిపెట్టారు.

ఎం. ఎల్. ఎ. నమిశిరాజా అదిరిదా వుల్లో ఎక్కడా వర్తాలేరు! రాజీనామా గొడమని ఎక్కడ ప్రాణంతీస్తారోనని సమిశిరాజా ముందురోజే మొహంతప్పించేశాడట! ప్రజాప్రతినిధులకెంతటి దుర్గతి సంప్రాప్తించెనకటా!

18 తేది రాత్రి నుండి 144 సెక్షను అమలుపరుస్తున్నారట. ఆత్మకూర్లో 144 అమలుజరపడం ఇదే మొట్టమొదటిసారట. మొత్తానికి కొండయ్య బృందం ఆత్మకూర్లో కూడా కాలుపెట్టి వచ్చింది!

. . .

'జై ఆంధ్ర' బృందం 17 తేది ఉదయగిరిని కూడా సందర్శించి, వుద్యమబలం సంప్రోక్షించి వచ్చింది. మాజీ సెక్రటరీ (స్వతంత్రపార్టీ) శ్రీ మాదాల తిమ్మయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో టి. సి., ధ. న, ఎం. సుం, వుపాధ్యాయ ప్రతినిధులు గరమ్ గరమ్ ప్రసంగాలు చేశారు.

తాలూకాఫీసుమీద వుద్యమకారులు 'జై ఆంధ్ర' పతాకాన్నావిష్కరించారు. తాలూకాఫీసు కాంపౌండు వరకు 144 సెక్షను విధించారట. పతాకావిష్కరణ సందర్భంలో పదిమందిని అరెస్టు చేశారు.

—తరువాయి 12 వ పేజీలో

## వార్తలు విశేషాలు

### 'కనపడుటలేదు'

మొన్న ఒక నెల్లూరు సమీప గ్రామంలో ముల్కీ వ్యతిరేక ఆందోళనకారులు ఈ విధంగా దండోరా (మైక్ ద్వారానే లెండి!) వేశారట:

"4½ అడుగుల పొడవు; చామనచాయ; కొత్తకరకుమాయని ఖద్దరు కాలర్ షర్టు, ధోవతి, అంగవస్త్రం వేసుకొని; నిగనిగమనే సులోచనాలు ధరించిన వ్యక్తి, ముల్కీ ఆందోళన ప్రారంభమైన నాటినుండి కనపించుటలేదు. వారి వునికి తెలిపినవారికి మంచి పారితోషికం ఇవ్వబడును"

ఈ చమత్కారపు ప్రకటన ఆనందింపదగేవుంది గదూ!


చీడలకు, తెగుళ్లకు...

వరి, పత్తి, మిరప, పొగాకు మున్నగు అన్నిపైర్ల చీడలు, తెగుళ్లను అత్యద్భుతంగా నివారించే మా నాగలిమార్కు మందులను వాడండి!

| |
|---|
| ముడతపిండి (బి. హెచ్. సి.) 10%, 5% |
| సెవిన్ డస్ట్ |
| ఎండ్రిన్ 20%, సూపర్ ఎండ్రిన్ 25% |
| మలాథియాన్ 50% (ద్రావకం) |

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్ (ప్ర) లిమిటెడ్ - నెల్లూరు-2.

(ఫోన్. 67).



క్రిస్‌మస్, పొంగల్ పండుగలకు

రెడీగా ధరించుటకు మీసైజు, మీ పిల్లల సైజులలో రెడీమేడ్ దుస్తులు.

కుట్టించుకొనుటకు రంగు, రంగుల వస్త్రములు ఎన్నో రకములు వచ్చియున్నవి. ఒకసారి విచ్చేసిచూడండి.

సిటీ డ్రస్ హోం

TEXTILERS, TAILORS AND READY MADE

ట్రంకురోడ్డు - నెల్లూరు.

Phone: 444.

